# పోలియో రహిత సమాజమే మన లక్ష్యం

## సర్పంచ్ గురు బ్రహ్మం



మార్కాపురం ఆర్. సి ఇంచార్జ్ పెన్ పవర్ డిసెంబర్ 21

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం శివరాంపురం లో ఆ గ్రామ సర్పంచ్ దెయ్యాలనాధ గురు బ్రహ్మం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా గురు బ్రహ్మం మాట్లాడుతూ, సమాజాన్ని పోలియో రహితంగా మార్చడం మనందరి సామూహిక బాధ్యత అని పిలుపునిచ్చారు.ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, సురక్షితంగా ఎదగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. 0 నుంచి 5 ఏళ్ల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని,పోలియో వ్యాధిపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కలగాలని ఆయన కోరారు.అలాగే, పోలియో సోకిన బాధితులను చిన్నచూపు చూడకుండా, వారిని ఆదరించి, అండగా నిలబడటం ప్రతి ఒక్కరి కర్తవ్యంఅని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అర్షియా ఆజ్మీ, ఏఎన్ఎం గీతాలక్ష్మి పాల్గొన్నారు.

# అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జోనల్ పోటీలలో స్పందన విద్యార్థుల ప్రభంజనం



గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 21

అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పోటీలలో స్పందన విద్యాసంస్థ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఘన విజయం సాధించారు. మార్కాపురం జోన్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో స్పందన విద్యార్థులు ఏకంగా 9 అవార్డులు గెలుచుకుని రారాజుగా నిలిచారు. మార్కాపురం జోన్ మొత్తంలోనే అత్యధిక అవార్డులు సాధించిన విద్యాసంస్థగా స్పందన ప్రత్యేక గుర్తింపు పొందింది. విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం , యాజమాన్య ప్రోత్సాహమే ఈ ఘన విజయానికి ప్రధాన కారణమని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరీలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అవార్డులు , సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. వీరందరూ ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "అబాకస్ , వేదిక్ మ్యాథ్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో గణిత నైపుణ్యాలు, మానసిక వేగం, ఏకాగ్రత , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఈ జోనల్ పోటీల్లో మా విద్యార్థులు సాధించిన ఘన విజయాలు స్పందన విద్యాసంస్థలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేలా విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తాము" అని తెలిపారు.

# ప్రజల మనసుల్లో వైయస్ జగన్‌కు సుస్థిర స్థానం

## – మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 21

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఆదర్శవంతమైన పాలన అందించి పేదప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు అన్నారు. ఆదివారం కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్ లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలు అమలు చేసి పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అని చెప్పి ప్రజలకు మోసం చేసిన చరిత్ర చంద్రబాబు ప్రభుత్వానిదని కదిరి బాబురావు విమర్శించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించి పెదలకు తోపుడు బండ్లు, మహిళలకు చీరలు పంపిణి చేశారు. కార్యక్రమంలొ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు మడతల కస్తూరి రెడ్డి, పాలగుళ్ల మల్లికార్జున రెడ్డి, ఒకే రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, జయరామిరెడ్డి, తమ్మినేని సుజాత, మూలే గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, షేక్ ఫయాజ్, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు -రక్తదాన శిబిరం ఏర్పాటు

గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 21

ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని నరవ రోడ్డు లో గల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపంలో గిద్దలూరు వై సి పి ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస రెడ్డి ,ఎంపీపీలు కడప లక్ష్మీ వంశీధర్ రెడ్డి ,షేక్ కాశీం బీ ,మేడురి వెంకట్ రావు ,వేగినాటి ఓసుర రెడ్డి ,జెడ్పీటీసీలు పగడాల శ్రీరంగం ,బండ్లమూడి వెంకట రాజయ్య ,మండల కన్వీనర్లు ఏరువ రంగా రెడ్డి ,మానం బాలి రెడ్డి ,గొంగటి చెన్నా రెడ్డి ,మేరీగ రవికుమార్ ,యాలం మురళి కృష్ణ ,బత్తెం ఓబుల్ రావు ,రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు బొర్రా కృష్ణ రెడ్డి ,అబ్దుల్ గఫార్ ఘోరీ ,కడప వంశీధర్ రెడ్డి ,వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి గ,చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,సూరా స్వామి రంగా రెడ్డి,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పల్లెబోయిన వెంకట రాజు ,ఇసుకల ఓబయ్య ,సీనియర్ నాయకులు నాగేళ్ల వెంగయ్య చౌదరి ,బాదం గోపాల్, భూమా నరసింహ రెడ్డి ,ఎదురు శ్రీనివాస రెడ్డి ,నగర పంచాయతీ కౌన్సిలర్లు ఖాతా నరసింహ రెడ్డి ,వినుకొండ మరియమ్మ ,పోలేపల్లి శివ , సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై 53 కేజీల కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు, దాతలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. అంతకుముందు రాచర్ల గేట్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





# పామూరులో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ డిసెంబర్ 21

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కనిగిరి వైసీపీ పార్టీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు స్థానిక పామూరు పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ గంగసాని లక్ష్మీ కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఎంపీపీ గంగసాని లక్ష్మి , హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ నేడు ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిగా లేని లోటు కనిపిస్తుందని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జనాలను నమ్మబలికించి నట్టేట ముంచేసారని అన్నారు. జగనన్న లేని లోటును ప్రజలు ఈ 18 నెలలో కాలంలోనే అర్థం చేసుకున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే టీడీపీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. 2029 లో మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షుడులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ మెదబలిమి, ఇర్రి కృష్ణ రెడ్డి, చాంద్ బాషా (బుజ్జి) , షేక్ గయాజ్, వైస్ ఎంపీపీ ఏసు రత్నం, మెడబలిమి గురవయ్య,పిన్నికి రత్తయ్య, కో ఆప్షన్ నాయబ్ రసూల్,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, మిరియం రామారావు,జమీల బేగం, ఓరుగంటి పద్మ, పందిటీ లక్ష్మీ, ఎంపీటీసీ సవరం రత్తమ్మ , ఏలిక అచ్చయ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరంలో కోలాహలంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

*గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ కన్వీనర్ బంగారు విశ్వరూపం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.*

*భారీ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు కార్యకర్తలు అభిమానులు.*

కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 21



కొమరోలు మండలం అల్లి నగరం గ్రామంలో ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఆనందోత్సవాలతో, కోలాహలంగా ఘనంగా నిర్వహించారు. అల్లినగరం గ్రామపంచాయతీ వైసిపి నాయకులు, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం కన్వీనర్ బంగారు విశ్వరూపం ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఆ సందర్భంగా బంగారు విశ్వరూపం నివాస గృహ ప్రాంగణం అలినగరం గ్రామం తో పాటు పంచాయతీలోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల తో నిండి కోలాహలంగా మారింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఐదు కిలోల భారీ కేక్ ను బంగారు విశ్వరూపం, ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, మాజీ ఎంపీటీసి సభ్యురాలు బంగారు నారాయణమ్మ, గోల్కొండ బ్రదర్స్ తదితరులు కట్ చేయగా, కార్యకర్తల అభిమానుల హర్షధ్వానాల మధ్య వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఆ సందర్భంగా ఆ ప్రాంతమంతా జై జగన్ నినాదాలతో మార్మోగింది. నేతలు, కార్యకర్తలు పరస్పరం కేకు తినిపించుకుంటూ ఆనందోత్సవాలను పంచుకున్నారు .ఆ సందర్భంగా బంగారు విశ్వరూపం మాట్లాడుతూ, అల్లినగరం గ్రామపంచాయతీ ప్రజల తరపున తాను వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అంటూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సవాలతో, సుఖశాంతులతో జీవించారని, తమ తండ్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ఆయన బాటలో నడుస్తూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయించుకున్న గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. గత ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడాన్ని ఇప్పటికీ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని , అందువల్ల 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రజలందరూ నిర్ణయించుకుని ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో గోల్కొండ బ్రదర్స్ అబ్దుల్ సుభాన్, సత్తార్, చాంద్ బాషా, నాయబ్ రసూల్, రహమతుల్లా ,మజీద్, జిలాని, రఫీ, రసూల్, మెకానిక్ రసూల్, ఖయ్యూం భాష, చెరుకూరి క్రిష్టయ్య, నాగూర్ వలి తోపాటు తిరుమలయ్య తదితర నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు బంగారు విశ్వరూపం ఆధ్వర్యంలో కొమరోలు, గిద్దలూరులో జరిగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు ప్రత్యేక వాహనాలకు వైఎస్ఆర్సిపి జెండాలు కట్టుకొని జై జగన్ నినాదాలతో కేరింతలు కొడుతూ తరలి వెళ్లారు.

# జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

*– డి ఎం డబ్ల్యూ ఓ జె. పార్థసారధి*



ప్రకాశం, పెన్ పవర్ డిశంబర్ 21

ప్రకాశం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రకాశం భవనంలో గల పిజిఆర్ఎస్ భవనంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్,జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖాధికారి జె. పార్థసారధి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు సెమి క్రిస్మస్ వేడుకలు సందర్భంగా ఆత్మీయ అతిథులకు తేనేటి విందును ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మించేందుకు కృషి

## చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని సూచించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 21

పోలియో రహిత సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు రైల్వే స్టేషన్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ఆరోగ్య శాఖ సిబ్బంది, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలు పోలియో బారిన పడకుండా, చిన్నారుల నిండు జీవితానికి ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. భారతదేశాన్ని పోలియోరహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతామని,తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, మరియు తెలుగుదేశం, బీజేపీ, జనసేన, నాయకులు, పట్టణ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# సీనియర్ వైసీపీ నాయకులకు ఘన సన్మానం

## సన్మానించిన ఉడుముల కోటిరెడ్డి

మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ డిసెంబర్ 21

వైసిపి అధిష్టానం ఇటీవల మార్కాపురానికి చెందిన నాయకులకు రాష్ట్ర,జాతీయ పదవులను ప్రకటించింది. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులను వైసిపి సీనియర్ నాయకులు ఉడుముల కోటిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎన్ఎస్ నగర్ లోని కోటిరెడ్డి నివాసంలో వెన్నా హనుమారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో జగనన్న వెంట నడిచిన సీనియర్ పార్టీ నాయకులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. జగనన్న పుట్టినరోజును రాష్ట్రంలోని మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని గుర్తు చేశారు. జగనన్న పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్ర ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయని తెలిపారు.జగనన్న ప్రజల కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన తీరు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు– పదవి, అధికారం అనుభవించేందుకు కాదు, ప్రజలకు సేవ చేసేందుకే..అని నిరూపించిన ముఖ్యమంత్రి మా జగనన్న అన్నారు. జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు తిరిగి స్వర్ణ యుగాన్ని చూడాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి ఆశీస్సులతో, మా అందరి అభిమానంతో వందేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





